https://teluguislam.net



# స్వర్గానికి తీసుకుపోయేబదులు సిఫారసునే ఎంచుకున్నారు

**61వ అంశం:**దైవప్రవక్త (సల్లం)కు తను కోరుకుంటే తన అనుచర సమాజంలోని సగం మందిని ఎలాంటి విచారణ లేకుండానే స్వర్గానికి తీసుకెళ్ళవచ్చనీ లేదా యావత్తు సమాజం కోసం సిఫారసు చేసుకోవచ్చనే ఎంపిక అధికారాన్ని ఇచ్చినప్పుడు ఆయన (సల్లం) సిఫారసునే ఎంచుకున్నారు.

عَنْ عَوْفَ ابْنِ مَالِكِ الْاَشْجَعِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ ((أَ تَدْرُوْنَ مَا خَيَّرَنِیْ رَبِّیَ اللَّيْلَةَ ؟)) قُلْنَا اَللّٰهُ وَ رَسُوْلُهُ اَعْلَمُ قَالَ ((فَاِنَّه خَيَّرَنِیْ بَيْنَ أَنْ يَدْخُلَ نِصْفُ أُمَّتِي الْجَنَّةَ، وَ بَيْنَ الشَّفَاعَةِ. فَاخْتَرْتُ الشَّفَاعَةَ)) قُلْنَا يَا رَسُوْلَ اللهِ ! اُدْعُ اللهَ اَنْ يَجْعَلَنَا مِنْ اَهْلِهَا . قَالَ (( هِيَ لِكُلِّ مُسْلِمٍ)) رَوَاهُ ابْنُ مَاجَةَ (صحيح)

హజ్రత్ ఔఫ్ బిన్ మాలిక్ అష్జయీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఓసారి మమ్మల్ని ఉద్దేశ్యించి, "గత రాత్రి నా ప్రభువు నాకు ఏం అధికారం ఇచ్చాడో తెలుసా?' ' అని అన్నారు. "దేవుడు, దైవప్రవక్తకే బాగా తెలుసు!" అని మేము విన్నవించుకున్నాం. "నా కిష్టమయితే నా అనుచర సమాజంలోని సగం మందిని (ఎలాంటి విచారణ లేకుండా) స్వర్గానికి పంపుతాడట. లేదా (యావత్తు సమాజం కోసం) నేను సిఫారసు చేసుకోవచ్చునట! నేను మాత్రం సిఫారసునే ఎంచుకున్నాను" అని చెప్పారాయన. అందుకు మేము, "దైవ ప్రవక్తా! మమ్మల్ని కూడా మీ సిఫారసు పొందేవారిలా చేయమని దేవుణ్ణి ప్రార్థించండి" అని కోరాం. అందుకాయన, "నా సిఫారసు (నా అనుచర సమాజంలోని) ప్రతి ఒక్క ముస్లింకూ లభిస్తుంది" అని అన్నారు. (ఇబ్నెమాజా-సహీహ్)★

عَنْ عَوْفِ بْنِ مَالِكِ الْأَشْجَعِيِّ قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ (( أَتَانِي آتٍ مِنْ عِنْدِ رَبِّي فَخَيَّرَنِي بَيْنَ أَنْ يُدْخِلَ نِصْفُ أُمَّتِي الْجَنةَ وَبَيْنَ الشَّفَاعَةِ فَاخْتَرْتُ الشَّفَاعَةَ وَهِيَ لِمَنْ مَاتَ لَا يُشْرِكُ بِاللّٰهِ شَيْئًا. )) رَوَاهُ التِّرْمِذِيُّ ، (صحيح)

★ సహీహ్ సుననె ఇబ్నెమాజా-అల్‌బానీ-*3485*

https://teluguislam.net



హజ్రత్ ఔఫ్ బిన్ మాలిక్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నా ప్రభువు దగ్గర్నుండి వచ్చే అతను (అంటే జిబ్రయీల్) నా దగ్గరికి వచ్చి సగం సమాజాన్ని స్వర్గానికి తీసుకెళ్ళటమో లేక మొత్తం సమాజం కోసం సిఫారసు చేయటమో ఏది కావాలో కోరుకోమన్నారు. అప్పుడు నేను సిఫారసు చేయటాన్నే ఎంచుకున్నాను. (కనుక వినండి!) చనిపోయే వరకూ అల్లాహ్‌కు ఇతరుల్ని భాగస్వాములుగా నిలబెట్టకుండా ఉండే ప్రతి వ్యక్తికీ నా సిఫారసు లభిస్తుంది. *(తిర్మిజీ-సహీహ్)*★

★ సహీహ్ సుననె తిర్మిజీ-అల్‌బానీ-రెండవ సంపుటి, *1986* వ హదీసు.